మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :287 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 18-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



## కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనేనా...

హైదరాబాద్, మార్చి 17: తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారని.. కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారులను తొలగించి.. బదిలీలు చేస్తేనే.. పరిపాలనపై పట్టు సాధించినట్లా అని ప్రతిపక్షాలను ఆయన నిలదీశారు. అన్నింటిని సరిదిద్దుకుంటూ వెళ్లడమే తన విధానమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వంపై అందరికీ నమ్మకం కలిగించడమే తమ లక్ష్యమని ఆయన కుండ బద్దలు కొట్టారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.6 వేల కోట్లతో ఈ పథకం చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు సాయంగా ఉంటుందని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 10 నెలల్లోనే 57,924 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని వివరించారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇన్నీ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం దేశంలోనే లేదని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు త్వరలోనే 1.20 కోట్ల చీరలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకే.. పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 29,550 పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం.. ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అదే విధంగా రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశామని.. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు సైతం పెట్టామని

2లో

## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు.. సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి 17: రిజర్వేషన్ల సాధనకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఈ బిల్లు కోసం లోక్ సభలో పోరాటం చేయాలని ఆయనను కోరతానని తెలిపారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మంగళవారం అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ

2లో

## తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై రగడ..

హైదరాబాద్, మార్చి 17: ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు త్వరలో మారనుంది. బదులుగా ప్రముఖ తెలంగాణ కవి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఆ యూనివర్సిటీకి పెట్టనున్నారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయం చట్టానికి సవరణ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి 15న అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టగా.. మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత సెప్టెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సురవరం పేరు పెట్టాలని నిర్ణయించగా.. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేశాఉ. పదో షెడ్యూల్‌లో ఈ వర్సిటీ ఉండటంతో ఇప్పటివరకు

2లో

## కేటీఆర్ ను కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరణ పరిణామం చోటు చేసుకుంది. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమావేశః అయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలతో తీన్మార్ మల్లన్న బీసీ బిల్లుపై చర్చించారు. బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా

2లో

## తెలంగాణ ప్రభుత్వ బంపర్ ఆఫర్.. అప్లై చేసుకుంటే 4 లక్షలు మీవే..

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. సెల్ఫ్ ఎంప్లయ్‌మెంట్ స్కీమ్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. రాజీవ్ యువ వికాసమ్ స్కీమ్ కింద అర్హులైన వారికి 4 లక్షల రూపాయలు ఇవ్వనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది. లోన్ అమౌంట్‌ను బట్టి 60 నుంచి 80 శాతం వరకు సబ్సీడీ వస్తుంది. ఈ స్కీమ్ ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు. ఈ స్కీమ్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? దరఖాస్తు చేసుకోవడానికి ఏఏ డాక్యుమెంట్లు కావాలి?.. సబ్సీడీ గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..మొదటగా %ట్ట్రజూం:7/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ%.లోకి వెళ్లాలి. తర్వాత మొబైల్ నెంబర్, ఈమెయిల్ అడ్రస్ ఉపయోగించి అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. మీ వ్యక్తిగత, చదువు, ఉపాధికి సంబంధించిన వివరాలను అందించాలి. అనంతరం అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలి. ఈ ప్రాసెస్ పూర్తవగానే.. అది రివ్యూలోకి వెళుతుంది. రివ్యూ పూర్తయి..మీరు అర్హులని తేలితే ఏప్రిల్ 5వ తేదీలోగా మీ దరఖాస్తు ఫైనలైజ్ అవుతుంది. మరింత సమాచారం కోసం జిల్లా బీసీ వెల్‌ఫేర్ అధికారికి కాల్ చేసి



కొనుక్కోవచ్చు. హెల్ప్‌లైన్ నెంబర్ 040-12345678కి ఫోన్ చేయవచ్చు.

2లో

## భార్యపై పెట్రోల్ పోసి సజీవదహనం చేసిన భర్త!

గోల్నాక, మార్చి 17: పచ్చని సంసారంలో అనుమానం చిచ్చుపెట్టింది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను సజీవదహనం చేశాడు. ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు విఫలయత్నం చేసి పోలీసులకు దొరికిపోయాడు. ఈ దారుణ ఘటన అంబర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ డి అశోక్ తెలిపిన వివరాల ప్రకారం..అంబర్ పేట పటేల్ నగర్ బిలాల్ మజీదు బస్తీకి చెందిన నవీన్ (32), రేఖ (28) భార్యాభర్తలు. వీరికి ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. ఈ దంపతులకు మారుడు (5), కుమార్తె (3) ఉన్నారు. నవీన్ స్థానికంగా ఓ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఎంతో సాఫీగా సాగుతున్న వీరి కాపురంలో కలతలు చెలరేగాయి. భార్య రేఖపై అనుమానం పెంచుకున్న నవీన్ తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో

## మోదీ వ్యాఖ్యలపై స్పందించిన చైనా



న్యూఢిల్లీ, మార్చి 17: అమెరికన్ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్జిమెన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పొరుగు దేశం చైనాతో సంబంధాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి మావో నింగ్ సోమవారం చైనాలో స్పందించారు. చైనాతో సంబంధాలపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఆమె అభినందించారు. మోదీ సానుకూల వ్యాఖ్యలతో ఇరు దేశాల విజయానికి దోహదపడతాయని ఆకాంక్షించారు. భారత్, చైనా దేశాల మధ్య వేలాది సంవత్సరాల చరిత్ర ఉందని గుర్తు చేశారు. నాగరికతతోపాటు మానవ ప్రగతిని ఈ ఇరుదేశాలు.. ఒకదానికొకటి

2లో

# కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనేనా..

సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో బిల్లు పెట్టామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారా చేసిందన్నారు.కానీ తాము దుబారా ఖర్చులు తగ్గిస్తూ.. అప్పులు చెల్లిస్తున్నామని చెప్పారు. నిత్యవసర ధరల నియంత్రణలో దేశంలోనే ముందున్నామని చెప్పారు. జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే తెలంగాణ ముందుందని గుర్తు చేశారు. ఇక ఇసుక విక్రయంలోనే రోజు వారీ ఆదాయం రూ. 3 కోట్లు పెరిగిందన్నారు. అబద్దాల పునాదులపై తాము ప్రభుత్వాన్ని నడపట్లేదన్నారు. దేశంలోనే ఇప్పటి వరకు ఎక్కడా కులగణన జరగలేదని గుర్తు చేశారు. దేశమంతా కుల గణన జరగాల్సిన అవసరం ఉందని.. దాని ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఒక్కప్పుడు నోటిఫికేషన్ల కోసం రాష్ట్రంలో ధర్నాలు జరిగేవన్నారు. గత పదేళ్లలో ఒక్క గ్రూప్–1 పరీక్ష సైతం నిర్వహించలేదని గుర్తు చేశారు. ఇక రూ.6 వేల కోట్లతో ఇలాంటి పథకాన్ని ఎవరూ ప్రారంభించలేదన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 5 వేల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో ఫలితాలు పారదర్శకంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తెర మీదకు తీసుకు వచ్చింది. దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల వరకు రాయితీతో రుణాలు అందిస్తుంది. ఒక్కో లబ్ధిదారుడికి రూ. 4 లక్షల వరకు మంజూరు చేస్తారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో రుణాలు అందజేయనుంది. ఈ పథకంలో దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు ఏప్రిల్ 5వ తేదీ. ఏప్రిల్ 6 నుంచి మే 31 వ తేదీ వరకు దరఖాస్తులను పరిశీలిస్తారు. జూన్ 2 వ తేదీన రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది.

## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు.. సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు.కులగణన, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఏడాది లోపు పూర్తి చేస్తామని చెప్పారు. రిజర్వేషన్లపై కేంద్రం అంగీకారం కోసం పోరాడతామని వెల్లడించారు. తెలంగాణలో 56.36 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని వివరించారు. బలహీనవర్గాలకు అండగా నిలబడాలనే.. కామారెడ్డి సభలో డిక్లరేషన్ పెట్టామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చెప్పినట్లే.. తెలంగాణలో కులగణన చేశామన్నారు. గతేడాది ఫిబ్రవరి 4న కేబినెట్‌లో తీర్మానం చేశామని చెప్పారు. తొలి దఫా సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశమిచ్చామన్నారు. 3.55 కోట్ల మందికిపైగా సంపూర్ణ వివరాలు అందించారన్నారు. ఈ సర్వేలో 75 వేలమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వస్తే.. కుల గణన సర్వే నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇక 2023 ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో పార్టీ కొలువు తీరింది. ఈ నేపథ్యంలో 2025 ఏడాది ప్రారంభంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణన చేపట్టింది. అయితే ఈ సర్వేలో బీసీల శాతం తగ్గిందంటూ ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. అంతేకాకుండా ఈ సర్వే అంతా తప్పుల తడకగా అభివర్ణించింది. ఇక ఈ విమర్శలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలంగా తొసిపుచ్చింది. అలాగే కులగణనలో పాల్గొనని వారి కోసం మరో అవకాశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పించిన సంగతి తెలిసిందే.

# తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై రగడ..

పేరు మార్చలేదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే ఈ యూనివర్సిటీలో ప్రవేశాలను పరిమితం చేశారు. దీంతో 1985 డిసెంబరు 2న స్థాపించిన తెలుగు యూనివర్సిటీ పేరును రేవంత్ ప్రభుత్వం మార్చింది.వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం సరికాదు.. ఆయనను అవమానించడమే'

తెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని శ్రీరాములు జయంతి సందర్భంగా కేంద్ర బండి సంజయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. అలాంటి మహనీయుని పేరును తొలగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సురవరం ప్రతాప్‌రెడ్డి అంటే మాకు గౌరవం ఉంది. ఆయన తెలుగు భాష ఉన్నతికి కృషి చేశారు. తెలుగు భాషాభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరును జరిపితే బాగుంటుంది. కానీ వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆయనను అవమానించడం అవుతుంది. ఆంధ్రా మూలాలు ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ సర్కారు.. ఎన్టీఆర్ పార్కు, కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పార్కుల పేర్లను, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం పేరును మార్చగలదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం తమ తప్పిదాన్ని సరిదిద్దుకొని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎవరీ సురంవరం? రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడుకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న జన్మించారు. మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో న్యాయవాద విద్య అభ్యసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన. 1952లో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా హైదరాబాద్ స్టేట్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడాదే 1953 ఆగస్టు 25న ఆయన మృతి చెందారు. ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది.


# మోదీ వ్యాఖ్యలపై స్పందించిన చైనా

నేర్చుకున్నాయని వివరించారు. గతేడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ సమాశమైయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇది ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు పురోగతితోపాటు అభివృద్ధికి మార్గదర్శకత్వాన్ని అందించిందని మావో నింగ్ వివరించారు.2020లో తూర్పు లడఖ్‌లో ఇరు దేశాలకు చెందిన సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ చోటు చేసుకుంది. ఆ క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్మమాన్ అడిగిన ప్రశ్నలకు ప్రధాని మోదీ తనదైన శైలిలో సమాధాన మిచ్చారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాలు.. వివాదాలుగా మారకుండా చూసుకుంటామని.. అది చర్చల ద్వారా మాత్రమే సాధ్యమవుతోందని ప్రధాని మోదీ.. ఈ ఇంటర్వ్యూలో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.2020 మే, జూన్ మాసాల్లో పాంగోంగ్ సరస్సు, గాల్వాన్ లోయ ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అనంతరం ఈ రెండు ప్రాంతాల్లో.. నాటి నుంచి గస్తీని నిలిపివేశారు. అయితే గతేడాది నవంబర్‌లో.. అంటే దాదాపు నాలుగు సంవత్సరాలు అనంతరం తూర్పు లడఖ్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ వద్ద ఇరు దేశాలు గస్తీని పున: ప్రారంభించిన సంగతి తెలిసిందే. భారత్, చైనా దేశాల మధ్య సరిహద్దు వివాదాలు నెలకొందన్నది వాస్తవమని ప్రధాని మోదీ ఈ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయం విధితమే. అలాగే చైనా దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ఇటీవల జరిగిన తన సమావేశం అనంతరం సరిహద్దు వద్ద సాధారణ పరిస్థితులు చోటు చేసుకోన్నాయని కూడా ప్రధాని మోదీ వివరించారు.

# గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు

## ఎస్సై సృజన్ కుమార్

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం బంజర తండ గ్రామానికి చెందిన బానోతు శ్వేత అనే మహిళ గుడుంబా అమ్మకాలను సాగిస్తున్నారు. పక్క సమాచారంతో స్థానిక ఎస్సై సృజన కుమార్ శ్వేత ఇంటి దగ్గరికి వెళ్లి 50 కేజీల బెల్లం 200 లీటర్ల పానకం మరియు రెండు లీదర్ల గుడుంబా ఉండగా వాటిని సీజ్ చేసి పానకంను ధ్వంసం చేసి ఆ మహిళపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ, గుడుంబా విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయి గుడుంబా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుంచి నల్ల బెల్లాన్ని అక్రమంగా తీసుకొస్తున్నారని తెలిపారు. ఎవరైతే గుడుంబా తయారు చేస్తే వారిపై కఠిన చర్యలు



తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ యాకేష్, తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ ను కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా బీఆర్ఎస్ నేతలను తీన్మార్ మల్లన్న కోరారు.ప్రభుత్వం బీసీ బిల్లు తేవటం గొప్ప విషయం కాదన్నారు తీన్మార్ మల్లన్న. దాన్ని పార్లమెంటులో ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కేంద్రంలో ఆమోదం కోసం జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేయాలని సీఎంకు డిమాండ్ చేస్తున్నామని మల్లన్న తెలిపారు. జంతర్‌మంతర్ దగ్గర ప్రభుత్వం, సీఎం దీక్ష చేసేలా ఒత్తిడి తేవాలని కేటీఆర్ హరీశ్‌రావును మల్లన్న కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని అందుకు మీ సహకారం కావాలని కేటీఆర్‌కు మల్లన్న విజ్ఞప్తి చేశారు.

ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్‌రెడ్డిని కూడా కలిశామని తీన్మార్ మల్లన్న తెలిపారు. అన్నిపార్టీల నేతలు బీసీ బిల్లుకు మద్దతిస్తామన్నారని తెలిపారు. అన్ని పార్టీల మద్దతుతో బిల్లును ఆమోదించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.కాగా, తీన్మార్ మల్లన్నను ఇటీవల కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రిపోర్టు పేపర్లు తగులబెట్టడంపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వాటికి రిప్లయ్ ఇవ్వకపోవటంతో పార్టీ నుంచి ఆయన్ను బహిష్కరించింది. సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా తనను సస్పెండ్ చేయించారని తీన్మార్ మల్లన్న అనంతరం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను తొక్కేసే కుట్ర జరుగుతోందని.. కులగణన మొత్తం తప్పుల తడక అని ఆరోపించారు. తీన్మార్ మల్లన్న బీసీ వాదంతో కొత్త పార్టీ పెట్టనున్నట్లు కూడా వార్తలు చక్కర్లు కొట్టాయి.అంతేకాదు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్‌కు వ్యతిరేకంగా తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని తీవ్రస్థాయిలో విమర్శించారు. పెద్ద ఎత్తున అవినీతి చేశారని ఆరోపించారు. ఈ క్రమంలో జైలుకు కూడా వెళ్లారు. ఈ నేపథ్యంలో తాజాగా కేటీఆర్‌ను మల్లన్న కలవడం ఆసక్తిగా మారింది.

## తెలంగాణ ప్రభుత్వ బంపర్ ఆఫర్.. అప్లై చేసుకుంటే 4 లక్షలు మీవే..

ఏ డాక్యుమెంట్లు కావాలి..

1) ఆధార్ కార్డు
2) తెలంగాణ డొమిసిల్ సర్టిఫికేట్
3) క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికేట్స్
4) బ్యాంకు అకౌంట్ వివరాలు
5) రేషన్ కార్డు
6) ఎంప్లమ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ రిజిస్ట్రేషన్

లోన్ సబ్సీడీ వివరాలు..

రాజీవ్ యువ వికాసమ్ స్కీమ్ కింద లోన్ తీసుకున్న వారికి సబ్సీడీ కూడా వస్తుంది. తీసుకున్న అమౌంట్‌ను బట్టి సబ్సీడీ పర్సెంటేజ్ ఉంటుంది. 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సీడీ వస్తుంది. మీరు లక్ష రూపాయల లోపు తీసుకుంటే 80 శాతం సబ్సీడీ పోతుంది. మిగిలిన అమౌంట్ మీరు కట్టుకోవాలి. లక్ష నుంచి రెండు లక్షల వరకు లోన్ తీసుకుంటే.. 70 శాతం సబ్సీడీ వస్తుంది. మిగిలిన 30 శాతం మీరే కట్టు కోవాలి. నాలుగు లక్షల వరకు లోన తీసుకుంటే 60 శాతం సబ్సీడీ వస్తుంది. మిగిలిన 40 శాతం మీరే కట్టుకోవాలి. ఉదాహరణకు మీరు ఈ స్కీమ్ కింద 3 లక్షలు లోన్ తీసుకుంటే ప్రభుత్వం 1.8 లక్షలు సబ్సీడీ కింద తీసేస్తుంది. మిగిలిన 1.2 లక్షలు మీరు కట్టుకోవాలి.

## భార్యపై పెట్రోల్ పోసి సజీవదహనం చేసిన భర్త!

గొడవపడేవాడు. దీంతో పెద్దలు కల్పించుకుని ఇద్దరికీ సర్దిచెప్పడంతో కొన్నాళ్లు బాగానే ఉన్నా.. నవీన్‌కు భార్యపై అనుమానం మాత్రం దూరం కాలేదు.ఈ క్రమంలో నవీన్ మళ్లీ వేధించసాగాడు. మార్చి 10వ తేదీ రాత్రి దంపతుల మధ్య మళ్లీ గొడవపడటంతో.. కోపోద్రిక్తుడైన మద్యం మత్తులో భార్య రేఖను అంతమొందించాలని అనుకున్నాడు. అంతే.. తన బైక్‌లో ఉన్న పెట్రోల్ తెచ్చి అమాంతం భార్య రేఖపై పోసి నిప్పంటించాడు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కాసేపటి తర్వాత మంటలు ఆర్పివేసిన నవీన్.. అత్తమామాలకు ఫోన్ చేసి.. రేఖ ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపాడు. ఆస్పత్రిలో చేర్పించానని, చికిత్స అందిస్తున్నట్లు నమ్మించే ప్రయత్నం చేశాడు. వెంటనే అక్కడికి పరుగు పరుగున వచ్చిన రేఖ తల్లిదండ్రులు కూతురుని చూసుకుని కుమిలిపోయారు. తీవ్రంగా కాలిపోయిన రేఖ చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. మృతురాలి తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నవీన్‌ను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాజకీయ కక్షలతో మాజీ సర్పంచ్ దారుణ హత్య



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 17:రాజకీయ కక్షల నేపథ్యంలో మాజీ సర్పంచ్ మెంచ్ చక్రయ గౌడ్ పై ప్రత్యర్థులు దాడి చేసిన ఘటన తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిసిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చక్రయ గౌడ్ (68) పై ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి కిరాతకంగా హత్య చేశారు.అనంతరం ఆయనను సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు సమాచారం. జరిగిన సంఘటనపై తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరిపి కేసు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనితో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ ఇందిరానగర్ ఇందిరానగర్ లోని “మస్జీద్-ఈ- హజా దిలవర్ షా బేగం” మస్జీద్ వద్ద ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదుకు వెళ్ళిన కార్పొరేటర్ రాగం ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ...30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చెయ్యడం ఆచారమని పేర్కొన్నారు. రాబోయే రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రహీం భాయ్, షఫి భాయ్, అజ్జు భాయ్, సయ్యద్ నయీమ్, ఆఫ్జల్, ఖాసీం, మహముద్, సత్తార్, సలీం, ఇక్బాల్, ఫరీద్, యూసుఫ్, నదీమ్, అహ్మద్, ఖలీల్, ముస్లిం సోదరుల తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 46 వివాహాలకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):దేవరుప్పుల పాలకుర్తి తొర్రూర్ రాయపర్తి పెద్ద వంగర వర్ధన్నపేట మండలాల్లో పర్యటించి ఒకేరోజు 46 వివాహాలకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రికార్డు సృష్టించారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలిచారు. సోమవారం 46 వివాహాలకు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులకు సంతోషకరమైన వైవాహిక జీవితం కోరుతూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడుబస్వ మల్లేష్, ఏల సుందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి నర్సింహులు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# మేడిపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రారంభం




మేడిపల్లి ,మార్చి 17, (నమస్తే హైదరాబాద్) :మేడిపల్లి మండల విద్యాధికారి నూతన కార్యాలయాన్ని సోమవారం ఎంఈఓ జి. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈ ఓ ను మండల పిఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు ఇ.వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎ. అనిల్ కుమార్, పెద్ది దామోదర్ లు శాలువాతో సత్కరించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యా సంస్థలు, విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండేందుకు సౌకర్యం గా ఉంటుందన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మజీద్ బండలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తాను కృషి చేస్తానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ సీఎంసీ ఎన్క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ వాటర్ ట్యాంకర్ల తో కాలనీ లో ఏర్పడిన ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని,అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కాలనీ వాసులు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కాలనీలో రోడ్లను, యూజీడీ పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ ఎన్క్లేవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 2004, 2019లో ఓటమికి కారణాలు ఇవే: సీఎం చంద్రబాబు


ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ జీవితంలో నన్నెవరూ ఓడించలేదని, గతంలో జరిగిన పరాజయాలకు తానే కారణమని స్పష్టం చేశారు. 2004, 2019 ఎన్నికల్లో పార్టీకి ఎదురైన ఓటమికి తన పద్ధతులు, పనితీరు, ఎమ్మెల్యేలతో సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. “పని, పని అంటూ నేను పని చేశాను. కానీ, కొన్ని కీలకమైన విషయాల్లో సమన్వయం లోపించడమే ఓటమికి కారణం” అని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. తన విధానాలపైనే పూర్తి నమ్మకం ఉందని, ప్రజల కోసం నిరంతరం పని చేయడంలో ఎలాంటి రాజీపడనని, రాజకీయంగా ఎదురైన ఓటములు తాను చేసిన పనులను కించపరిచేలా కాకుండా మరింత ముందుకు సాగేలా మార్పులే తెచ్చాయని అన్నారు. ఎప్పటికీ ప్రజలతోనే ఉండాలి. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. కానీ, దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెడితే, ఓటమికి ఆస్కారం ఉండదు” అని చంద్రబాబు పేర్కొన్నారు. తన హయాంలో అమలు చేసిన పలు సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధికి కొత్త మార్గాన్ని చూపాయని, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు, ఐటీ రంగంలో చేసిన విప్లవాత్మక ప్రగతి గురించి ఆయన ప్రస్తావించారు. “గతంలో మనం తీసుకొచ్చిన సంస్కరణలు ప్రపంచానికి మార్గదర్శకంగా మారాయి. తెలుగువారి ప్రతిభను గ్లోబల్ స్థాయిలో చాటిచెప్పేలా చేశాయి” అని అన్నారు. ప్రపంచంలోని ఏ అభివృద్ధి చెందిన ప్రాంతానికి వెళ్లి గట్టిగా తెలుగులో మాట్లాడితే పెద్ద సంఖ్యలో తెలుగువారు అక్కడ చేరుకుంటారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.తెలుగు ప్రజలు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని, ఇది తాను తీసుకొచ్చిన సంస్కరణల ఫలితమేనని అన్నారు. “మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానాన్ని సాధించగలం” అని అన్నారు. సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో మరో ఆసక్తికర విషయం వెల్లడించారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులదే అయితే వారిలో 33 శాతం మంది తెలుగువారేనని తెలిపారు. ఈ గణాంకాలు తెలుగువారి ప్రతిభను ప్రపంచానికి చాటుతాయని, భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. “మన ప్రతిభ, మన కృషితో 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుంది” అని సీఎం ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తెలుగు జాతి ప్రాభవం మరింతగా పెరుగుతుందని, ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు తమ గౌరవాన్ని నిలబెట్టుకుంటారని చంద్రబాబు నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.“2047 నాటికి మనం జూరిష్ వంటి ప్రపంచ ఆర్థిక రాజధానులను అధిగమించి, గ్లోబల్ లీడర్ గా అవతరిస్తాం” అని ఆయన అన్నారు.

# ట్రంప్ ట్రూత్ సోషల్ నెట్‌వర్క్‌లో చేరిన ప్రధాని మోడీ..



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకున్నారు. మొదట ఏఐ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న ఇంటర్వ్యూను డోనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా నెట్‌వర్క్ ట్రూత్ సోషల్ లో పంచుకున్నారు. ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ కూడా ట్రంప్ ట్రూత్ సోషల్ నెట్ వర్క్ లో చేరారు. అనంతరం తన మొదటి ట్రూత్ (నెట్ వర్క్ పోస్ట్) ఇలా రాసుకొచ్చారు ‘ట్రూత్ సోషల్‌లో చేరినందుకు ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో ఉద్వేగభరితమైన, అర్థవంతమైన సంభాషణల్లో పాల్గొనడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు’ అని పోస్ట్ పెట్టారు ప్రధాని మోడీ. ఇదే సందర్భంగా తన పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూను పంచుకున్నందుకు డొనాల్డ్ ట్రంప్‌కు మోదీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ‘నా మిత్రుడు, అమెరికా అధ్యక్షులు ట్రంప్ కు ధన్యవాదాలు. నా జీవిత ప్రయాణం, భారతదేశ నాగరికత దృక్పథం, ప్రపంచ సమస్యలు, మరిన్నింటితో సహా విస్తృత శ్రేణి అంశాలను నేను ఇక్కడ చర్చించాను’ అని ట్రంప్ ఇంటర్వ్యూను పంచుకున్న పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. అంతకు ముందు లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ డొనాల్డ్ ట్రంప్ పాలన, ఆయనతో స్నేహం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.’ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పరస్పర విశ్వాసం అనే బంధాన్ని పంచుకున్నాను. మా ఇద్దరికీ జాతి ప్రయోజనాలే ముఖ్యం. ఇదే సర్వోన్నతమని మేమిద్దరం భావిస్తాం. అందుకేనేమో మా ఇద్దరి మధ్య మంచి స్నేహం, అనుబంధం కొనసాగుతోంది. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ మదిలో అమెరికా అభివృద్ధిపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉంది. ట్రంప్ పై కాల్పులు జరిగిన సమయంలోనూ నేను ఆయనలో హుషారు, దృఢసంకల్పం చూశాను’ అని ట్రంప్ గురించి చెప్పారు మోడీ.

# ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు



శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హెూం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది. తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు సంస్థ వెబ్‌సైట్ %స్త్రంతీఎశ్రీశీస్త్రఱర్‌ఱఎం.ఎశీ.ఱఅ% లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాలి. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హెూం డెలివరీ చేస్తుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000ను సంప్రదించాలని సూచించారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం.

- అంబరాన్నంటిన ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణన కృతజ్ఞతాభినందన సభ
- ఎస్సారెస్పీ దేవాదుల ద్వారా తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీరు
- గోదావరి జలాలతో తుంగతుర్తి నియోజకవర్గం సస్యశ్యామలం చేస్తా
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ పెట్టిన మందుల సామేల్ అభినందనీయుడు
- వ్యవసాయ రంగంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా ఆదుకుంటా
- అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తుంగతుర్తి నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మూడు రంగుల జెండాతో కిక్కిరిసిన తుంగతుర్తి
- ఎస్సీ బీసీల ఆకాంక్షను ప్రతి బింబించేలా సభ సక్సెస్
- సభను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్







నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 17: దశాబ్దాల కాలంగా ఎన్నో పోరాటాలు చేసిన ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ మరియు బీసీ కుల గణనను ఏ ప్రభుత్వం కూడా చేయలేదని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ బిసి కులగణన అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ శాసనసభ సమావేశాల్లో చట్టం చేసి వాటికి ఆమోదం తెలిపి రూపకల్పన చేస్తామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఈ చట్టసభలో అమలు చేయనున్నట్లు తెలిపారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ మరియు బీసీ కులగల చేపట్టి సామాజిక న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గ సహచరులకు దక్కుతుందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు నియోజకవర్గాన్ని మిగిలిన నాలుగు సంవత్సరాలలో గోదావరి నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఎస్సారెస్పీ దేవాదుల ప్రాజెక్టు నుండి నీరు పుష్కలంగా తెస్తానని అలాగే నియోజకవర్గంలో ఎంతమందికి అర్హత ఉంటే అందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తామని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందేలా చేస్తామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అండగా కట్టుబడి ఉన్నదని గతంలో ఉన్న ప్రభుత్వాలు మాటలకే పరిమితం అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత నా సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి మాజీ జడ్జి, షమీం అక్తర్ ఆధ్వర్యంలో ముందడుగు వేసిందని అలాగే షమీం అక్తర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ పర్సంటేజ్ ని 17 నుంచి 18 శాతానికి ప్రభుత్వం పెంచబోతుందని అలాగే సామాజిక న్యాయం కోసం బీసీ కులగలను చేసిందని ఒక లక్ష నాలుగువేల మంది ఉద్యోగస్తులను పెట్టి 160 కోట్ల ఖర్చుతో బీసీ కులగణన సర్వే జరిపామని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అప్పట్లో తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి నీళ్లు కావాలని కొట్లాడిన నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు కలిషిత నీరు తాగి అనారోగ్యాల బారిన పడుతున్నారని అలాంటి బాధలు లేకుండా గోదావరి జలాలతో మూసి నదిని ప్రక్షాళన చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగు త్రాగు నీరు అందజేస్తామని తెలిపారు. నైజాముని పైజాం ఊడగొట్టి తరిమికొట్టిన గడ్డ ఈ తుంగతుర్తి గడ్డ అనీ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 21 కోట్ల రూపాయల రుణమాఫీ 18 వేల కోట్ల రైతు ఆత్మీయ భరోసా సన్నధాన్యానికి క్వింటాలకి 500 రూపాయల బోనస్ ఇచ్చిందని తెలిపారు. గత పాలకులు చేసిన అప్పులకు లక్ష యాభై మూడు వేల కోట్ల బాకి కట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నడుపుతుందని అన్నారు. మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1985 కు ముందు ఈ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామానికి గాని రోడ్లు లేవని నేను శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత ప్రతి గ్రామం ప్రతి తండాలకు రోడ్లు వేసిన ఘనత తమదని అన్నారు. 1994 సంవత్సరంలో గ్రూపు తగదాలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించిన ఘనత తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉన్నదని తుంగతుర్తి అంటే కాంగ్రెస్ పార్టీ అనే చెప్పే విధంగా చేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వర్తిస్తాయని అన్ని కులాల వారిని మండల అధ్యక్షులుగా చేసిన ఘనత రెండుసార్లు డిసిసి ప్రెసిడెంట్ చెవిటి వెంకన్న యాదవ్ ని నా హయాంలో చేశానని తెలిపారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ మరియు బీసీ కులగణన మంచి నిర్ణయమని సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జనగణన జరిగింది కానీ కులగణన జరగలేదని కులగరణ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అలాగే ప్రతి 10 కుటుంబాలకు ఒక వ్యక్తిని పెట్టి శాస్త్రీయ పద్ధతుల చేసిన ఘనత ప్రభుత్వాన్నిదని అన్నారు. ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యకలాపాలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ఈ కృతజ్ఞతా సభ ఎంతో దోహదపడుతుందని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేపట్టేందుకు తాటిపాముల ముద్దుబిడ్డ క్యాప్టెన్ ఉత్తం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ వేసి రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ఇచ్చిన ఆదేశాలతో ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ బిసి కుల గణన చేసినందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృతజ్ఞుడని అలాగే దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతం మాట్లాడుతూ 70 సంవత్సరాల కల 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి మాదిగ బిడ్డ గర్వించదగిన విషయం ఏదైనా ఉందంటే అది ఏ బి సి డి వర్గీకరణ అని అన్నారు. తుంగతుర్తి ముద్దుబిడ్డ పోరాటాల పులిబిడ్డ స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ రాష్ట్రంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనకబాటు తనలో ఉందని రాష్ట్ర మంత్రులు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిచే దిశగా తమకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ సభలో సాగునీటికి నిధులు మంజూరు చేయడం ఎంత ఉత్తేజాన్ని నింపింది. అదేవిధంగా చాలాకాలం తర్వాత నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 1400 కోట్ల రూపాయలతో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉంచినట్టు తెలిపారు. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు 35 సంవత్సరాల తిరుమలగిరి కేంద్రంలో జూనియర్ కళాశాల సాంక్షన్ చేయడం అలాగే ఆరు కోట్ల రూపాయలతో తిరుమలగిరి జూనియర్ కాలేజ్ నిర్వహణ మరియు 36 కోట్ల రూపాయలతో తిమ్మాపురం నుంచి నూతనకల్ రోడ్డు నిర్మాణం తుంగతుర్తి నుంచి రావులపల్లి ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం నా హయాంలో చేయడం ప్రభుత్వానికి నేను మరియు నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

అలాగే గత ప్రభుత్వాలు కేతిరెడ్డి కెనాల్ మరియు రుద్రమ చెరువు వెంపటి పెద్ద చెరువును రిజర్వాయర్ చేయడానికి అవకాశం ఉన్న చేస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకుందని మన ప్రజా ప్రభుత్వంలో రుద్రమ చెరువు మరియు వెంపటి పెద్ద చెరువును రిజర్వాయర్ చేయుటకు సహకరించాలని మంత్రులను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రజా ప్రభుత్వానికి ఎస్సీ వర్గీకరణ బిజీ కులగరణ చేపట్టినందుకు కృతజ్ఞతాభినందన సభ ఏర్పాటు చేస్తున్నానని మంత్రులకు నా తోటి శాసనసభ్యులకు తెలియజేసిన వెంటనే సానుకూలంగా స్పందించి సభకు వచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల పక్షాన తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామెల్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాయుద్ధ నౌక ఏపూరి సోమన్న, గిద్దెగళం గిద్దె రామనర్సయ్య, ఎర్ర అనుదీపు కళాబృందం ఆట పాటలతో సభను ఉద్రుతలుగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, , తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతం, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,తెలంగాణ రైతు సమన్వయ సమితి కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,నల్లగొండ అద్యక్షుడు శంకర్ నాయక్, యాదాద్రి అధ్యక్షుడు సంజీవరెడ్డి, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య,మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సింగిల్ విండో చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్ లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు,మండల అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు,యువజన విభాగం నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ ఎంపిటిసి సోమేశ్వర్ రావు మృతి

## సౌమ్యుడు,అన్ని రాజకీయ పార్టీల నేతలతో సత్సంబంధాలు



నమస్తే హైదరాబాద్ : అనారోగ్యం కారణంగా మాజీ ఎంపిటిసి బోయినపల్లి సోమేశ్వర రావు మృతి చెందారు.ఐనవోలు మండలంలోని పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బోయినపల్లి సోమేశ్వర రావు సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ తన నివాసంలో మృతి చెందారు.సోమేశ్వర రావుకు వర్ధన్నపేట నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సత్సంబంధాలు ఉండి సౌమ్యుడిగా పేరుంది. సోమేశ్వర రావు మృతితో గ్రామం శోక సంద్రంలో మునిగింది.అయితే అంత్యక్రియలు మంగళవారం పంతిని గ్రామంలో నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి చెంది తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

# మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శ



నమస్తే హైదరాబాద్ : :మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధి మడికొండ ప్రాంతానికి చెందిన గడ్డం ఐల్లయ్య సోమవారం మరణించగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ మృతుడి నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి,కాజీపేట దర్గా పిఏసిఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రవీందర్ మృతి కలచివేసింది

## నివాళులు అర్పించిన వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా

## అప్పుల బాధతో కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఆత్మహత్య

నమస్తే హైదరాబాద్ : :కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ రవీందర్ మృతి తనను ఎంతగానో కలచివేసిందని వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా విచారం వ్యక్తం చేశారు. రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ (54) అప్పుల బాధతో రెండురోజుల క్రితం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మెరుగైన చికిత నిమిత్తం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మృతుడి స్వగ్రామం రఘునాథపల్లిలోని స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి భౌతికకాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.పరామర్శించిన వారిలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు,అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, తదితరులు ఉన్నారు.





# సోమేశ్వర రావు మరణం బాధాకరం

## మాజీ ఎంపీటీసీ సోమేశ్వర రావుకు నివాళులు అర్పించిన ఈగ మల్లేశం

నమస్తే హైదరాబాద్ : :మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు మరణించడం ఎంతో బాధాకరమని ఆయన మరణం ఆ కుటుంబానికి తీరని లోటని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు ఆదివారం అర్ధరాత్రి మరణించగా విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం సోమవారం పంతినిలోని సోమేశ్వర రావు నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి మనో ధైర్యం కల్పించారు. ఆయన వెంట వర్ధన్నపేట మాజీ సర్పంచ్ అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి,మల్లిఖార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిలువేరు కుమారస్వామి,ఇల్లంద గ్రామ మాజీ సర్పంచ్ తూల్ల కుమారస్వామి,నీటి తీరువా సంఘం మాజీ అధ్యక్షులు కరిమిళ్ళ సంపత్ రావు,సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గణేష్, సీనియర్ నాయకుడు తుమ్మల యాకయ్య, సాంబయ్య,శ్రీనివాస్,నాయకులు,తదితరులు ఉన్నారు.






# ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యం

## ఆరుబయట పక్షులకు,జంతువులకు నీటి తొట్లను ఏర్పాటు చేయాలి

## అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి



నమస్తే హైదరాబాద్ : :ప్రకృతిని కాపాడడం అంటే మన మనుగడను మనం కాపాడుకోవడమే అని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ నీరు (జలం) సర్వకోటి జీవి జీవనానికి ప్రాణధారమని తెలిపారు.వేసవికాలం వస్తోంది..!మనుషులమైన మనకు నీళ్ళే కాకుండా అనేక రకాలైన ద్రవ పదార్థాలు,శీతల పానీయాలు తీసుకున్న ఒక్కొక్కసారి మనకు దాహం తీరదు. పశుపక్షాదుల గురించి ఆలోచించండి అని కోరారు. జంతువులకు,పక్షులకు నీళ్లు అందేలా చేయాలని వాటికి చెందాల్సిన నేచురల్ రిసోర్సెస్ ని, పరిసరాలను మనం విధ్వంసం చేసి మన అవసరాలకు మించి మన మనుగడకి వాడుకుంటున్నాం,అవి నీళ్లు లేక ఆహారం లేక అలమటిస్తున్నాయని,ఇక ఈ వేసవికాలంలో వాటిని రక్షించేందుకు కనీసం మనం మన ప్రయత్నం చేద్దామని,మన డాబాలు,బాల్కనీలలో,మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో వాటికి నీటి తొట్లను, కొన్ని రకాలైన దినుసులను వాటికి అందుబాటులో ఉంచినట్లయితే అవి వేసవి తాపానికి గురికాకుండా రక్షించ బడతాయని సూచించారు.మేము చేస్తున్నాం దయచేసి అందరూ సహకరించండి.వీలైనంత త్వరగా వాటికి నీటితొట్లను,ఆహార దినుసులను ఏర్పాటు చేద్దాం అని పిలుపునిచ్చారు.బడి పిల్లలకు,మహిళలకు,కాలనీ వాసులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ అనుమతులు లేని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

## రైస్ మిల్లుల యజమాన్యాలపై కలెక్టర్ కు ఫిర్యాదు రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి వల్లందాస్ కుమార్




నమస్తే హైదరాబాద్ : :రైస్ మిల్లుల యజమాన్యాలపై రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఫిర్యాదు చేశారు.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న కొంతమంది రైస్ మిల్లుల యజమాన్యాలు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా రైస్ మిల్లులు నడుపుతున్నారని, అలాంటి అక్రమ రైస్ మిల్లుల యజమాన్యాలను గుర్తించి వెంటనే వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్ కు రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఫిర్యాధు చేసినట్టు తెలిపారు.ఇల్లంద వ్యవసాయ మార్కెట్ పరిధిలో 26 రైస్ మిల్లులు ఉన్నప్పటికీ ఇందులో కేవలం మూడు రైస్ మిల్లుల యజమాన్యాలు మాత్రమే ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్నారని, మిగతా 23 రైస్ మిల్లుల యజమాన్యాలు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లులను నడుపుతున్న రైస్ మిల్లుల యజమాన్యంతో సంబంధిత అధికారులు కుమ్మక్కై చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ప్రభుత్వం నుండి అనుమతులు లేని రైస్ మిల్లుల యజమాన్యాలు ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కు వచ్చే ఆదాయానికి గండికొడుతూ ప్రభుత్వానికి ఎలాంటి పనులు చెల్లించకుండా మిల్లు యజమాన్యాలు దళారి వ్యవస్థను సృష్టించుకొని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ను రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లులను గుర్తించి సీజ్ చేసి మిల్లుల యజమానులపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి ఏప్రిల్ నెలలో రాబోవు రబీ సీజన్ కు ప్రభుత్వం నుండి అనుమతులు లేని రైస్ మిల్లులకు సిఎంఆర్ ను నిలిపి వేయాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటికి వస్తాయని ఆయన కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు లేదు

## బిఆర్ఎస్,బీజేపీ లకు ముస్లిం మైనారిటీలంటే గౌరవం లేదు

## అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు చర్చపై మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** :పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన పొట్టి శ్రీరాములు చర్చ పై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడారు.పొట్టి శ్రీరాములు చర్చ మీద మా అందరికీ ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు చాలా గౌరవం ఉందని ఉందన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డ కొత్త లోనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించారని అన్నారు.అంతేకాక ఇండియన్ పీనల్ కోర్టును భారతీయ న్యాయ సంస్థ అని ముందుకు తీసుకొచ్చిన దుర్భర ఘనత బీజేపీ పార్టీది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని అగౌరవ పరిచే విధంగా ఏనాడు ప్రవర్తించలేదన్నారు.కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్ టీం అని బీజేపీ పార్టీ ఇండియా టీం అని మాట్లాడుతున్నారు.బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల తీరును ప్రజలందరూ గమనిస్తున్నారన్నారని తెలిపారు.ముస్లింలు అంటే గౌరవం లేకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మాట్లాడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ప్రజలకు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు.పార్లమెంట్ లో మొన్న అంబేద్కర్ ను అవమానిస్తూ నేడు అసెంబ్లీలో దళిత స్పీకర్ ను అవమానిస్తే దానిపైన ఎవరు స్పందించలేదు అన్నారు.పొట్టి శ్రీరాములు అంటే బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల కంటే మా కాంగ్రెస్ ప్రభుత్వానికే చాలా ఎక్కువ ప్రేమ ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను,మతాలను బేధాభిప్రాయాలు లేకుండా ఒక మంచి ధోరణితో ముందుకు సాగుతుంటే బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక మా కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద పై బురద జలుతున్నారన్నారు.

# దళిత,కార్మికుల హక్కుల సాధనకు శ్రమించిన గొప్ప నాయకుడు బంగారు లక్ష్మణ్

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్





**నమస్తే హైదరాబాద్ :** దళిత,కార్మికుల హక్కుల సాధనకు శ్రమించిన గొప్ప నాయకుడు దివంగత నేత బంగారు లక్ష్మణ్ అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. సోమవారం దళిత హక్కుల ఉద్యమ నేత,కార్మిక నాయకుడు,భారతీయ జనతా పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు దివంగత బంగారు లక్ష్మణ్ 86వ జయంతి కార్యక్రమాన్ని వరంగల్ కాశిబుగ్గలోని ఓ అనాధ ఆశ్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలెపాక మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో నిర్వహించగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి,కేక్ కోసి పిల్లలకు తినిపించారు.అనంతరం ఆశ్రమానికి నిత్యవసర వస్తువులను బీజేపీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

# రైల్వే సమస్యలపై రాజ్యసభలో ప్రసంగించిన ఎంపీ రవిచంద్ర



**నమస్తే హైదరాబాద్ :** రైల్వేలో నెలకొన్న సమస్యలపై రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం ప్రసంగించారు.రఘుపతి రాఘవ రాజారాం,పతిత పావన సీతా రాం,సుందర విగ్రహ మేఘశ్యాం,గంగా తులసీ సాలగ్రాం,భద్రగిరీశ్వర సీతారాం,భక్త జనప్రియ సీతారాం,జానకి రమణా సీతారాం,జయ జయ రాఘవ రాజారాం అంటూ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో సోమవారం మధ్యాహ్నం బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొని ప్రసంగించారు.అధ్యక్ష మహోదయ్ దక్షిణ గంగగా పిలువబడుతున్న గోదావరి నది ఒడ్డున కొలువైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం

దక్షిణ అయోధ్యగా పేరొందినది.ఈ ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం మరింత అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం,రైల్వే లైన్ ఏర్పాటు చేయకపోవడాన్ని మీ దృష్టికి తెస్తున్న.ఈ పవిత్ర ఆలయం కేవలం ప్రార్థనా స్థలం మాత్రమే కాదు,మన సాంస్కృతిక,ఆధ్యాత్మిక వారసత్వానికి చిహ్నం.ఈ ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత గొప్పగా చాటి చెబుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కొత్తగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఏర్పాటు చేసిన విషయాన్ని తమరికి గుర్తు చేస్తున్న.ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు,ముఖ్యంగా శ్రీరామ నవమి సమయంలో భద్రాచలం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిందిగా,సముచితమైన రీతిలో నిధులు కేటాయించడం మరింత గొప్పగా అభివృద్ధి చేయాల్సిందిగా సవినయంగా మనవి చేస్తున్న అధ్యక్షా అని మాట్లాడారు. రోడ్ ఓవర్ బ్రిడ్జిలు,రోడ్ అండర్ బ్రిడ్జిలు భూసేకరణ సమస్యలు,యుటిలిటీలను మార్చకపోవడం,రాష్ట్ర ప్రభుత్వాలతో ఖర్చు-భాగస్వామ్య ఒప్పందాలు లేకపోవడం వల్ల అనేక ఆర్ఓబిలు,ఆర్యుబీలు ఆలస్యమవుతున్నాయి అధ్యక్ష

ఉత్తర,దక్షిణాది రాష్ట్రాలకు మధ్య ప్రవేశ ద్వారంగా ఉన్న ఖాజీపేట రైల్వే కూడలిని డివిజన్ గా ప్రకటించి,దాని సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవలసిందిగా ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్న.దక్షిణ మధ్య రైల్వేకు సింహభాగం తెలంగాణ నుంచే సుమారు 48 శాతం ఆదాయం సమకూరుతున్నది.దీన్ని దృష్టికి పెట్టుకుని మా రాష్ట్రంలోని రైల్వే స్టేషన్స్ లో ప్రయాణీకుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్న. సిద్ధిపేట-గౌర్రాలగొడ్డి మార్గంలో చిన్న కోడూరు మండల కేంద్రంలో స్టేషన్,ప్లాట్ ఫారంలను ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తుండడాన్ని మీ ద్వారా రైల్వే మంత్రిత్వ శాఖను కోరుతున్న.

హైదరాబాద్ బొల్లారం యార్డ్ వద్ద లెవల్ క్రాసింగ్ 250 తెలంగాణ ప్రభుత్వం ఖర్చులను పంచుకోవడానికి ఇష్టపడకపోవడంతో ఆలస్యమవుతున్నది.లెవల్ క్రాసింగ్ 247 (మేడ్చల్-మల్కాజ్ గిరి)రాష్ట్ర ప్రభుత్వం భూమిని సేకరించకపోవడం వల్ల పెండింగ్‌లో పడింది.

బీపీ-8 నేరెడ్ మెట్ రోడ్ అండర్ బ్రిడ్జి రాష్ట్ర ప్రభుత్వం అప్రోచ్ రోడ్ల కోసం పార్ట్ ఎస్టిమేట్ సమర్పించకపోవడంతో ఆలస్యమైంది

ఖమ్మం స్టేషన్‌లో తీవ్రమైన రద్దీ కారణంగా మూడవ ప్లాట్ ఫారంను ఏర్పాటు చేస్తున్నందున లెవెల్ క్రాసింగ్ ను తొలగించడం వల్ల ప్రజలకు తలెత్తున్న ఇబ్బందులను తొలగించడానికి అండర్ బ్రిడ్జిని నిర్మించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్న అధ్యక్ష మహోత్సవానికి అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద

మేడ్చల్,మల్కాజ్ గిరి స్టేషన్ల పునరాభివృద్ధి నెమ్మదిగా సాగుతోంది.కరోనా మహమ్మారి సమయంలో రద్దయిన అనేక రైళ్లు ఇప్పటికీ పునరుద్ధరించబడలేదు.కాజీపేట-విజయవాడ,మణుగూరు-కాజీపేట ప్యాసింజర్.కొల్హాపూర్- మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి నడిపించాలని విజ్ఞప్తి చేస్తున్న.సిర్పూర్ కాగజ్ నగర్ నుండి హైదరాబాద్‌కు కొత్తగా రైలును ప్రారంభించాలని,

కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నిజామాబాద్ వరకు పొడిగించాలని,మంచిర్యాల నుండి తిరుపతికి కొత్తగా రైలును ప్రారంభించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు అందుతున్నాయి అధ్యక్ష అలాగే,మహబూబాబాద్,డోర్నకల్,మందమర్రి, బీబీనగర్ శంకర్ పల్లి స్టేషన్స్ లలో రైళ్లను ఆపాలని ప్రయాణీకుల నుంచి డిమాండ్ ఉంది.అనేక స్టేషన్లలో ప్రయాణీకులకు సరిపోను మరుగుదొడ్లు, తాగునీరు విశ్రాంతి గదులు లేని విషయాన్ని తమరి దృష్టికి తెస్తున్న.ఉదాహరణకు జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలోని భద్రాచలం రోడ్,ఖమ్మం, వరంగల్ స్టేషన్లలో విశ్రాంతి గదులు,తాగునీరు, మరుగుదొడ్లు,వేచి ఉండే ప్రదేశాల పునరుద్ధరణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి.ఈ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని కోరుతున్న ఛైర్మన్ సార్.ఆయుష్మాన్ భారత్ యోజన కింద పేర్లు నమోదుచేసుకున్నప్పటికీ, సెంట్రల్ హాస్పిటల్ లాలాగూడ,విజయవాడ ఆసుపత్రులు ఈ పథకం కింద అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలందించే విధంగా రైల్వే బోర్డుకు తగు ఆదేశాలివ్వాలని మీ ద్వారా కోరుతున్న.

రాష్ట్ర ప్రభుత్వాలతో మెరుగైన సమన్వయం ద్వారా మీ దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వానికి,రైల్వే మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేస్తున్న అని మాట్లాడారు.

# మహిళలు మానవ అక్రమ రవాణా ఆపడానికి కృషి చేయాలి

## మానవ అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండాలి

## డిఆర్డిఏ సెర్ప్ ఏపిఎంలు వేణు,కిరణ్

**నమస్తే హైదరాబాద్ :** మానవ అక్రమ రవాణా పై మహిళలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట సెర్ప్ ఏపిఎం వీర్ల వేణు ట్రైనర్ రాయపర్తి ఏపీఎం కిరణ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బృందావన మండల సమైక్య కార్యాలయంలో ప్రతినిధులకు,వివోఏలకు (హ్యూమన్ ట్రాఫికింగ్) మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సమావేశానికి రాయపర్తి ఏపిఎం కిరణ్ వర్ధన్నపేట ఏపీఎం వేణులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.కొంతమంది మోసపూరితమైన వ్యక్తులు మాయ మాటలతో అమాయకులను టార్గెట్ చేసి,బాండెడ్ లేబర్ గా,సెక్స్ వర్కర్లుగా మార్చుతున్నారని తెలిపారు.అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిస్సహాయులైన పేదలను వారి అవసరాలను ఆసరా చేసుకుని ఉద్యోగ అవకాశాల పేరుతో మహిళలు,బాలికలను డబ్బు ఏరా చూపి వివిధ నగరాలలో అమ్ముతున్నట్లు తెలిపారు. చిన్నారులను కిడ్నాప్ చేసి బిక్షటన చేస్తున్నారు మరికొందరు అవయవాల మార్పిడికి,లైంగిక అవాంఛ తీర్చుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మానవ అక్రమ రవాణా నిర్మూలించుటకు మహిళలందరూ సంకటితం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల సమైక్య ప్రతినిధులు అరుణ పల్లవి సునీత,రజిత,సీసీలు గోలి కొమురయ్య,రమేష్ వివిధ గ్రామాల వివోల ప్రతినిధులు కట్ట రజిత,శ్వేత,నజీమా,అనిత,సరిత, మౌనిక,పద్మ,మంజుల,శోభ,వివోఏలు హైమా,బిర్రు దయాకర్,పద్మ,రమ,కవిత,కత్తి,స్రవంతి,శోభ,సుభద్ర,ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి,మురళి,తదితరులు పాల్గొన్నారు.





# ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ ని పరామర్శించిన ఎంపీ రవిచంద్ర



**నమస్తే హైదరాబాద్ :** :ఇటీవలే అనారోగ్యానికి గురై విశ్రాంతి తర్వాత కోలుకుని పార్లమెంట్ కు హాజరైన ఉపరాష్ట్రపతి,రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత,రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహచర ఎంపీలతో కలిసి సోమవారం పరామర్శించారు.పార్లమెంట్ ఆవరణలోని రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్ లో ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు.ప్రజలు, దేవుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడం పట్ల ఎంపీ రవిచంద్ర ఆనందం వ్యక్తం చేశారు.మరింత కాలం ప్రజా సేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఉపరాష్ట్రపతిని కలిసి పరామర్శించిన వారిలో తెలంగాణకు చెందిన భాజపా ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ కూడా ఉన్నారు.

# విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలి

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

## ఆనందోత్సాహాల నడుమ అల్ఫోర్స్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు








నమస్తే హైదరాబాద్ : :విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలని,విజయానికి కావలసిన వనరులను కల్పించి వారిని సమాజంలో మందంజలో నిలపవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సిబిఎస్ఇ) వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అన్ని రకాల చేయూతనిస్తారని,ఆ చేయూతను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకున్నట్లయితే విజయ పరంపరను అనుభవిస్తారని,అత్యుత్తమ స్థానాలలో స్థిరపడేదందుకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతోపాటు కావలసిన వనరులను సైతం సమకూర్చి వారికి అందించి అగ్రగామిగా నిలుపుతూ ఉండడం చాలా హర్షదాయకమని చెప్పారు.విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాలు చాలా గొప్ప గొప్పవని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. విద్యార్థులు వార్షిక ప్రణాళికలో రూపొందించిన విషయాలను తప్పనిసరిగా నేర్చుకొని విషయాలలో పట్టు సాధించాలని సూచించారు.వార్షిక ప్రణాళిక భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ ప్రతిభ పాటవ పోటీలలో,పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు,నాటికలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ధృఢ సంకల్ప బలంతోనే లక్ష్య చేధన సాధ్యం

## సీ.ఎస్.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి

నమస్తే హైదరాబాద్ : ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని చేధించడం కోసం ధృఢమైన సంకల్ప బలంతోనే సాధ్యం అవుతుందని సీ.ఎస్.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి అన్నారు.జడ్చర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,సోషల్ వెల్ఫేర్ విద్యాలయాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో సీ.ఎస్.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ప్రస్తుత సమయం పరీక్షా కాలం కనుక పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కూల్ వైపు చివరి దశలో ఉన్నారని ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని జరగబోవు పరీక్షల్లో విజయవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.అదేవిదంగా ఈ ప్రపంచం నుండి రంగుల ప్రపంచంలోకి వెళ్తున్నారు,దాదాపు ఒక ఐదు సంవత్సరాలు కష్టపడితే మిగతా జీవితాన్ని ఇంద్రధనస్సులా చేసుకోగలరని విద్యార్థులకు సూచించారు.ఎవరి జీవితాన్ని వారే లైఫ్ డిజైన్ చేసుకోవాలని,ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎప్పుడు ఎదురుచూడకూడదన్నారు.స్వామి వివేకానంద చెప్పినట్టు ప్రస్తుత భారతదేశంలో యువకులు అధికంగా ఉన్నారు,యువశక్తిని ఉపయోగించి మీ జీవితానికి దశ దిశ మీరే నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైందని,అలాగే ప్రస్తుత పరిస్థితులు యువతీ,యువకులు గమనించాలని, ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితికి చేరుకోవడానికి చదువు ఒక్కటే మార్గమని,దానిని ఎవరు దొంగతనం చేయరు,ఎంత బాగా చదువుకుంటే అ చదువు మన జీవితాన్నే కాదు కుటుంబ,సమాజ మార్పుకి నాంది పలుకుతుందని చెప్పారు.సమాజం ఆరోగ్యంగా ఉంటే దేశం బాగుపడుతుంది,మనలను దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఉన్నతమైన స్థానంలో చేరుస్తుందని అన్నారు.ప్రస్తుత పరిస్థితులు చాలా అవాంఛనీయ సంఘటనలతో వ్యవస్థ కొనసాగుతుందని,స్త్రీలకు భారతదేశంలో పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు ఉన్నా,మనుగడలో స్వేచ్ఛ స్వతంత్రాలకు నేటి వనిత దూరంగా ఉందని, ఆధునీక యుగంలో పూర్తిగా మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలు లేవు,దానికి కారణం మనలో మనకి దూరం,ఒకరిపై ఒకరికి సరైన అవగాహన లేకపోవడం ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో ఉన్న పెను మార్పులు కాలానుగుణంగా సమాజం మార్పుతో పాటు చెడు అనే డ్రగ్స్,స్త్రీల పట్ల లైంగిక వేధింపులు,వరకట్నం అనే వ్యవస్థ ఇలా స్త్రీలు అనేక సమస్యలను సమాజంలో ఎదుర్కొంటున్నారని తెలిపారు.భారతదేశంలో స్త్రీ ఆర్థికపరమైన,ఆరోగ్యకరమైన స్వేచ్ఛ ఉన్నా అది మనుగడలో స్వేచ్ఛ లేని జీవిగా జీవిస్తున్నారని, వీటికి అన్నిటికి మనం చరమగీతం పాడాలంటే బాగా చదువుకొని సమాజం పట్ల కుటుంబ వ్యవస్థల పట్ల,గురువుల పట్ల గౌరవ మర్యాదలు ఒకరిపై ఒకరికి అవగాహన కలిగిన రోజు అది మనలో మార్పు ఆ మార్పు సమాజంలో గొప్ప మార్పుని తీసుకువస్తుందని అన్నారు.డీజే స్కూల్ ప్రిన్సిపాల్ రాజారాణి మాట్లాడుతూ ప్రస్తుత సమయం మీ జీవితానికి సంబంధించిన పరీక్ష కాలం కనుక పరీక్షలు మీరు ఆరోగ్యకరమైన మెరుగైన వాతావరణంలో రాయాలని,మీ ప్రతిభకు నిదర్శనం పదవ తరగతి అని,మంచి మార్కులు రావాలి అంటే బాగా చదువుకొని ప్రతి ఒక్క ప్రశ్నకు సమాధానం,అలాగే గ్రామర్ లో చిన్నచిన్న ప్రశ్నలకు మీరు సరైన సమాధానం ఇచ్చుకుంటూ పోతే తప్పకుండ మంచి మార్కులతో చాలా సులభంగా ఉత్తీర్ణత సాధిస్తారని సూచించారు.మీ మైండ్ సెట్ ని తో డిస్కషన్ కమాండ్ స్టడీస్ తో మంచి ప్రతి పని ప్రదర్శించగలరని భావిస్తున్నానని అన్నారు. ముందుగా చిన్నచిన్న ప్రశ్నలకు మీరు సమాధానం ఇచ్చుకుంటూ పోతే తప్పకుండ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు చొప్పున మీకు 20 మార్కులు పరీక్షలో సంపాదించుకోగలరని,మిగిలినవి మీకు అర్థం అయినవి బాగా రాయగలం అనుకున్నవి ముందుగా రాస్తే దాని ద్వారా కొన్ని మార్కులు మీరు ఈజీగా సంపాదించుకోగలరు అని మెళుకులను చెప్పారు. పదవ తరగతి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ వేణు,ఇంచార్జ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమార్సీబీ బ్రాంచ్ చైర్మన్ తక్కలపల్లి సత్యనారాయణకు స్పందన ఎక్సలెన్స్ అవార్డు



నమస్తే హైదరాబాద్ : :ఎమార్సీబీ బ్రాంచ్ చైర్మన్ తక్కలపల్లి సత్యనారాయణకు స్పందన ఎక్సలెన్స్ అవార్డు దక్కింది.గత 25 సంవత్సరాలుగా ఎమార్సీబీ ద్వారా నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని ప్రజలకి అందిస్తూ,ప్రజల మన్ననలు పొందారు.వీరు ఎన్నో సామాజిక కార్యక్రమాలు కూడా చేస్తున్నారు.వృద్ధాశ్రమాల ద్వారా అనాదలకు వృద్ధులకు తన వంతు సహాయం చేస్తున్నారు.అంతేకాక తన దగ్గర పని చేసే 23 మంది పని వారికి వివిధ ప్రాంతాలలో ఎమార్సీబీ శాఖలు ఏర్పాటు చేసి వారికి జీవన ఉపాధి కల్పించారు.ఇన్ని రకాల సేవలు చేసినందుకుగాను భారత దేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా స్పందన ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సినీనటుడు మురళీ మోహన్, చంద్రబోస్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ

నమస్తే హైదరాబాద్ : :పలు మృతుల కుటుంబాలను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పరామర్శించారు. ఐనవోలు మండలం పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి దంపతులు మృతుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా రఘునాథపల్లి మండలం కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు (పాక్స్) చీమలపాటి రవీందర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన వెంట జనగాం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.





# ఈనెల 19న వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాటం మహాధర్నా



## రండి...కదలిరండి...కలిసి పోరాడుదాం

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

నమస్తే హైదరాబాద్ : :ఈనెల 19న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాటం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు. పాలకులు మారిన,పరిస్థితులు మారని ఎంజీఎం హాస్పిటల్ పరిస్థితిలపై భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాటం మహాధర్నా కార్యక్రమం మార్చి 19న బుధవారం నిర్వహించబోయే సభ స్థలాన్ని బీజేపీ నాయకులతో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సోమవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్ షా,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకుల రఘునారెడ్డి,మాచర్ల దీన్ దయాల్,జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్,జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్,ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, కార్యాలయ సెక్రటరీ పెద్ది నవీన్,శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ,డివిజన్ అధ్యక్షులు జెట్లింగ్ శివప్రసాద్,తోట సురేష్,బీజేపీ నాయకులు కందుకూరి శ్రీనివాస్,విట్టల్ బోర,తదితరులు పాల్గొన్నారు.

# యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత

## నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగం రాజీవ్ యువ వికాసం పథకం
## రాజీవ్ యువ వికాస పథకానికి యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలి
## కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి
## సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి,ఎమ్మెల్యే నాగరాజు లకు ఎస్సీ ల తరపున కృతజ్ఞతలు



**నమస్తే హైదరాబాద్ :** :తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్నదని,ఇది యువత సాధికారత కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దార్శనికత అని కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి అన్నారు.సోమవారం వర్దన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి మాట్లాడుతూ మార్చి 2025 నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా,తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించిందని దీని ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా,రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.వరంగల్ జిల్లాలోని యువతీ,యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతీ యువకులకు తెలియచేయాలని కోరారు.రాజీవ్ యువ వికాస పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శాశ్వత తాగునీటి సౌకర్యంకు ఏర్పాట్లు

## ఆసుపత్రి వైద్యుల సొంత ఖర్చులతో తాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేస్తున్నాం
## మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరాము
## ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
## ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్



**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ విజయకుమార్ తెలిపారు. ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త కథనాలకు ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్ స్పందించారు.గత సంవత్సర కాలంగా ఆసుపత్రిలో నీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు తమ సొంత ఖర్చులతో ఆసుపత్రిలో శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో శాశ్వత తాగునీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. తాగునీటి సౌకర్యం కోసం మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ ను సంప్రదించామని ఆస్పత్రికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. అందుకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆసుపత్రికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. గత సంవత్సర కాలంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వర్ధన్నపేట చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని వైద్య సేవలతో పాటు ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనే విధంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే గత పది రోజులుగా తమ సొంత ఖర్చులతో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఇకముందు ఆసుపత్రిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శాశ్వత పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తము వచ్చే రోగులకు వారితో వచ్చే కుటుంబ సభ్యులకు తగిన సేవలు అందించడానికి ఆసుపత్రి సిబ్బంది సిద్ధంగా ఉందని ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.





# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

**నమస్తే హైదరాబాద్ :** :వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మండల మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు మామ గోనె నారాయణ రావు దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపెల్లి సోమేశ్వర రావు మరణించగా సోమవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,మాజీ వైస్ ఎంపీపీ చొప్పరి యాకలక్ష్మి సోమయ్య,నాయకులు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య,సిందెం లక్ష్మి నారాయణ, తదితరులు ఉన్నారు.





# వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నీటి కొరత లేదు

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ
## ఆసుపత్రిలో సిబ్బందికి, రోగులకు బోర్ వెల్ ద్వారా నీటి సౌకర్యం కల్పిస్తున్నాం







**నమస్తే హైదరాబాద్ :** :వర్దన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తాగునీటి కొరత లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలనుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఏరియా హాస్పిటల్ వర్దన్నపేటలో పర్యటించి హాస్పిటల్ లో ఉన్న తాగునీటి సమస్యపై తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపి పేషెంట్ల కొరకు నిర్మించిన ఆర్ఓఆర్ లో ప్రతిరోజు పురపాలక శాఖ నుండి వాటర్ ట్యాంకర్ తెప్పించి ప్రజలకు అందించడం జరుగుతుందని,మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలను తీర్చడానికి వాటర్ ప్లాట్ఫామ్ నిర్మించి దానికి సంబంధించిన ట్యాంక్ కూడా తేవడం జరిగిందని తెలిపారు.త్వరలో ఆ ట్యాంక్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరం అందించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.వాస్తవానికి ఇక్కడ ఎలాంటి నీటి సమస్య సమస్య లేదు సిబ్బందికి మరియు వార్డులోని పేషెంట్లకు బోర్ వెల్ ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.బోర్ వెల్ ద్వారా తగిన నీటిని అందించలేక ఉండడం వలన దానిని త్వరలో రిపేర్ చేసి నిరంతరం నీటిని అందించడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు.ప్రజలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉండడానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.వార్డులను సందర్శించి పేషెంట్ల ద్వారా నీటి సమస్య గురించి తెలుసుకోవడం జరిగిందని పేషెంట్లు కూడా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి నీటి సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని,డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది వారి వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని దానికి సంబంధించిన వారి పేర్లతో సూచించిన నోటీసు బోర్డు కూడా పెడుతున్నామని చూపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ అనిల్ కుమార్,ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..